నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,3 జూలై 2024

నీటిపారుదలకు ఆటంకం లేని విధంగా పనులు

భీమవరం,మేజర్న్యూస్: ఖరీఫ్ పంట సాగులో నీటిపారుదలకు ఆటంకం లేని విధంగా అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి ప్రవీణ్ ఆదిత్యతో కలిసి సాగునీటి పనులపై జన వనరుల శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు శివారు భూములకు సైతం సాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన పనులను వెంటనే చేపట్టాలన్నారు. తాడేపల్లిగూడెం, తణుకు, ఉండి, నరసాపురం సబ్ డివిజన్ల పరిధిలో లాకులు కొత్తవి అమరచడం, కొన్ని రిపేర్లు చేయడం వంటి 49 పనులకు సంబంధించి రూ.5.79 కోట్లకు ఓ అండ్ ఎం కింద నిధుల మంజూరుకు ప్రతిపాదనలను పంపడం జరిగిందని జలవనుల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కాలువల్లో పూడికతీతకు సంబంధించి 20పనులు మంజూరయ్యాయని కెనాల్స్ ఈఈ దక్షిణామూర్తి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా జల వనరుల శాఖ అధికారి ఎంవివి కిషోర్, కెనాల్స్ ఇ.ఇ ఎం.దక్షిణామూర్తి, గోదావరి హెడ్ వాటర్ వర్క్స్ రిజర్వ్ కన్జర్వేటర్ ఇ.ఇ ఆర్ కాశీ విశ్వేశ్వరరావు, డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కృష్ణా డెల్టాకు సాగు,తాగునీరు విడుదల

- పోలవరంకు శాపంగా మారిన జగన్
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

పోలవరం,మేజర్ న్యూస్: కృష్ణా డెల్టాకు సాగు,తాగు నీరందించేందుకు బుధవారం పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల పథకాల నుండి నీటిని విడుదల చేస్తామనిరాష్ట్రజలవనరులశాఖామంత్రినిమ్మల రామానాయుడు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు ఆయన మంగళవారం ఉదయం సందర్శించారు.ప్రాజెక్టు స్పిల్‌వే,కాఫర్ డ్యామ్ పనులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు వద్ద జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మధ్యాహ్నం మీడియా సమావేశం నిర్వహించారు. కృష్ణ డెల్టాకు ఖరీఫ్ కు సాగు,తాగు,నీరు అందించాలనే ఉద్దేశంతో పట్టిసీమ, పురుషోత్తం పట్నం,తాడిపూడి,పుష్కర ఎత్తిపోతల పథకం పంపుల నుండి నీరు విడుదల చేస్తున్నామన్నారు. పట్టిసీమ నుండి బుధవారం ఉదయం 7.27 నిమిషాలకు గోదావరి నీటిని తరలిస్తామన్నారు. 800 క్యూసెక్కులు, తాడిపూడి నుంచి 890 క్యూసెక్కులు,పురుషోత్తం పట్నం నుంచి 1000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామన్నారు. పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతలపథకాలుప్రారంభించినఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు.అసెంబ్లీలోజగన్‌గతంలో మాట్లాడుతూ పట్టిసీమ కాదు ఒట్టిసీమ అని ఎగతాళి చేశారని, ఇప్పుడు అదే కృష్ణ, రాయల సీమకు సాగు,తాగు నీటికి ఆధారంగా మారిందని రామా నాయుడు అన్నారు. కృష్ణా డెల్టాకు పట్టిసీమ ప్రాజెక్ట్ బంగారు సీమ అయ్యిందన్నారు.ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 30 లక్షల ఎకరాలకు త్రాగు,సాగు నీరు కృష్ణ డెల్టా కు అందిస్తున్నామన్నారు. ఎంతో ఉపయోగకరమైన పోలవరం ప్రాజెక్టుకు జగన్ శాపంగా మారాడని దుయ్యబట్టారు. మంత్రి వెంట ఇరిగేషన్ అధికారులు, టి.డి.పి. నియోజక వర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, మాజీ జడ్పీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు పాల్గొన్నారు.

డయేరియా, విషజ్వరాల కేసులు నమోదైతే కఠిన చర్యలు

- కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు,ఈఓపిఆర్‌డిలు ఉదయం 6 గంటలకే పర్యవేక్షించాలి
- శానిటేషన్,త్రాగునీరు సమస్యల నమోదుకు కంట్రోల్ రూమ్

ఏలూరు,మేజర్న్యూస్: జిల్లాలో అపారిశుధ్యం, కలుషిత నీరు కారణంగా ఎక్కడైనా డయేరియా, విష జ్వరాల కేసులు నమోదు అయితే సంబంధిత శాఖల అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం జిల్లాలో శానిటేషన్, త్రాగునీరు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో కలిసి మునిసిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్ లో పారిశుధ్యం, త్రాగునీరు, దోమల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రజలసమస్యలు నమోదు కోసం ఏర్పాటుచేసిన 9491041188నెంబర్‌కుశానిటేషన్,దోమలసమస్య,త్రాగునీటి కలుషి తంపై పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు.జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా డయేరియా కేసులు నమోదు అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానన్నారు. పట్టణ ప్రాంతంలో మునిసిపల్ కమిషనర్లు, గ్రామ ప్రాంతాలలో పంచాయతీ కార్యదర్శులు, ఈఓ పిఆర్డీలు ఉదయం 6 గంటల నుండే హాజరై పారిశుధ్య పనులు పర్యవేక్షించాలన్నారు. తాను పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎక్కడైనా అధికారుల అలక్ష్యం కారణంగా డయేరియా కేసులు నమోదైతే వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించాలని కలెక్టర్ వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు.ఈసమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, ఆర్ డబ్ల్యూ ఎస్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, ప్రభృతులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాయకర్

మొగల్తూరు,మేజర్న్యూస్: మొగల్తూరు మండలం నాగిడిపాలెం బ్రిడ్జి దగ్గర ఉన్న దారితిప్ప వ్యవసాయ మార్కెట్ శాఖ చెక్ పోస్ట్‌ను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం లో రికార్డులను పరిశీలించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పెన్షన్ సొమ్ము రూ 2.50 లక్షలతో పంచాయితీ ఉద్యోగి పరార్

- ఇబ్బంది లేకుండా సొంత సొమ్ము సర్దుబాటు చేసిన మంత్రి 'నిమ్మల'
- ఉద్యోగిపై పాలకొల్లు రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

పాలకొల్లు,మేజర్న్యూస్: పాలకొల్లు మండలం లంకల కోడేరు గ్రామంలో సోమవారం పెన్షనర్లకు పంపిణీ చేయాల్సిన రూ.2లక్షల, 50వేల ,500లు సొమ్ముతో పంచాయతీ ఉద్యోగి పరారైన సంఘటన వెలుగులోకి వచ్చింది. పెరిగిన పెన్షన్ల సొమ్ము పంపిణీ తొలి రోజునే లబ్ధిదారులకు నిలిచిపోయే పరిస్థితిరాకూడదనేఉద్దేశంతో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఔదార్యం చూపారు. ఆయన తన సొంత డబ్బులను సర్దుబాటు చేయడంతో పెన్షన్ దారులకు సొమ్ము పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే ఈనెల ఒకటో తేదీన పంపిణీ చేయాల్సిన పెన్షన్ సొమ్మును లంకలకోడేరు గ్రామపంచాయతీ 2 కార్యదర్శి బతావత్ రాము శనివారం బ్యాంకు నుంచి డ్రా చేశాడు. సోమవారం ఉదయమే పంపిణీ చేయాల్సి ఉన్నఅతను సొమ్ముతో సహా పరారైనట్లు తెలియడంతో ఆగ్రామమరొక కార్యదర్శి ఉన్నతాధికారులకు సమాచారం అందించాడు. లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము పంపిణీ మొదలు పెట్టకపోవడంతో ఆ విషయం మంత్రి రామానాయుడుకు తెలిసింది. వెంటనే స్పందించిన ఆయన పాలకొల్లు ఎంపీడీవోను అరా తీయగా జరిగిన విషయాన్ని చెప్పారు. దీంతో మంత్రి రామానాయుడు వృద్ధులు,దివ్యాంగులు, వితంతువులు నిరాశ చెందకూడదని,ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తన సొంత సొమ్ము 2,50,500లను సర్దుబాటు చేసి పంపిణీ ప్రారంభించాలని చెప్పారు. దీంతో ఆ పంచాయతీ పరిధిలోని 38 మంది పెన్షన్ దారులకు సొమ్ము చేతికి అందింది. పెన్షన్ సొమ్ముతో పరారైన పంచాయతీ ఉద్యోగి విషయాన్ని ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్య భూషణ్‌కు మంత్రి ఫోన్లో వివరించారు. పరారైన ఉద్యోగి పంచా యతీకి సంబంధించి ఆర్థికపరమైన లావాదేవీలు జరుపుకుండా లాగిన్ నిలుపుదల చేసేలా చొరవ తీసుకున్నారు. ఉద్యోగి పై పోలీస్ కేసు నమోదు కావడంతో జిల్లా ఎస్పీ, డీఎస్పీలతో ను మంత్రి మాట్లాడారు. ఉద్యోగిని అరెస్టు చేసేందుకు పోలీస్ యంత్రాంగం టీములుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టింది.

తహశీల్దార్ కార్యాలయంలో చంద్రబాబు,పవన్,అంబేద్కర్ చిత్రపటాలు



నరసాపురం,మేజర్న్యూస్:రాష్ట్రప్రభుత్వంఅన్నిప్రభుత్వ కార్యాలయా ల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను ఉంచాల్సిందిగా ప్రకటించింది.దీంతో నరసాపురం పట్టణంలో ఉన్న అన్ని ప్రభుత్వకార్యాలయాల్లోనూ ఈ రెండు ఫోటోలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉంది. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో గతం నుండి అనేక మంది దేశ నాయకుల ఫోటోలు ఏర్పాటు చేశారు.తాజాగా తాసిల్దార్ చాంబర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను ఏర్పాటు చేశారు.

ఆశ్రం ఆసుపత్రి భవనంపై నుండి దూకి వ్యక్తి ఆత్మహత్య

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు రూరల్ మార్కాపురం పంచాయతీ పరిధిలో ఉన్న ఆశ్రమం హాస్పటల్లో బిల్డింగ్ పై నుండి దూకి హాస్పటల్లో ట్రీట్మెంట్ పొందుతున్న పేషంట్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు మృతుడు నూజివీడు నియోజకవర్గం ముసునూరి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన వేమూరి సత్యనారాయణ (40) సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్న ఏలూరు రూరల్ పోలీసులు.కాగా మృతుడి ఆత్మహత్యకు పలు అనుమానాలు ఉన్నాయి అని ఆరోపిస్తున్న మృతుడు బంధువులు. ఆశ్రమం ఆసుపత్రిలో కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది. మృతుడి బంధువులకు తెలియకుండా మృత దేహాన్ని తరలిస్తున్నారని ఆరోపించారు.కనీసం ఒక పోలీసు అధికారి కూడా లేకుండా మృత దేహాన్ని ఘటన స్థలం నుండి తరలిస్తున్నారనే నేపథ్యంలో మృతుడి బంధువులు హాస్పిటల్‌లో ధర్నానిర్వహించారు.దర్యాప్తు ప్రారంభించారు.

జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత లేదు

- 34 మంది వృద్ధుల మరణాలకు బాధ్యుడు
- రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల

పాలకొల్లు,మేజర్న్యూస్: జగన్ దుర్మార్గపు ఆలోచనతో రాజకీయ లబ్ధి పొందాలనేఉద్దేశంతోనేనాడుపెన్షన్ల కోసం మండుటెండలో,వడగాల్పుల్లో వృద్ధులను తిప్పి 34మంది మరణాలకు బాధ్యుడయ్యాడని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. వృద్ధులు దివ్యాంగులు వితంతువులకు సామాజిక పెన్షన్లు ఇళ్ల వద్ద పంపిణీ చేయలేదనే కుట్ర నేడు కళ్ళకు కట్టినట్లు రుజువైందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆయన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒక్క రోజులోనే సచివాలయ ఉద్యోగులు నేరుగా ఇళ్లకు వెళ్లి సామాజిక పెన్షన్ల పంపిణీ పూర్తి చేసే వ్యవస్థ మనకు ఉందని రాష్ట్రంలో 95 శాతం జరిగిన తీరును బట్టి తెలుస్తుందనిఇదిమాప్రభుత్వ విజయమన్నారు. సచివాల య ఉద్యోగుల ద్వారా ఒక్క రోజులోనే పెన్షన్లు పంపిణీ చేయవచ్చని నాడు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ను చెప్పినా పట్టించుకోలే దన్నారు. గత ప్రభుత్వం రాబోయే 25 సంవత్సరాల ఆదాయాన్ని తాకట్టుపెట్టి అప్పుతెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసిందన్నారు. అయినప్పటికీ ఎంతో దూరదృష్టి కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనకడుగు వేయకుండా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాక రాష్ట్రాన్ని అభివృద్ధిపథంకు కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలోనాయకులు పెచ్చెట్టి బాబు, జి.వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కోడి విజయ భాస్కర్, బొప్పన హరి కిషోర్, మామిడిశెట్టి పెద్దిరాజు,పాముల రజిని, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలరాజుకు కారు బహుమతి ఇచ్చిన అభిమానులు

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: సర్పంచ్‌గా గెలిస్తే చాలు.ఖద్దరుబట్టలు,కారు, అనుచరులు అంటూ అంతా ఇంతాహంగామచేస్తారు. ఇక ఎమ్మెల్యేగా గెలిస్తే.. కేబినెట్ మినిస్టర్‌లా హడావిడి చేస్తుంటారు.ఏకంగా పదికి తక్కువ కాకుండా ఓ కాన్వాయ్‌నే మెంటెన్ చేస్తారు. అధికార దర్పం అంటే ఇది అనే లెవల్లో సీన్ క్రియేట్ చేస్తారు. కానీ వీటన్నీటికి భిన్నంగా తాజాగాఅధికారిక సమావేశాలకు, పార్టీ మీటింగ్‌లకు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనకు బైక్‌పైనే ఆంధ్రప్రదేశ్ లో గెలిచిన ఒక ఎమ్మెల్యే వెళ్తున్నారు. దూర ప్రాంతం అయితే మిత్రుల కార్లలో హాజరవుతున్నారు. ఇదంతా చూసిన ఓటర్లు, అభిమానులు ఎమ్మెల్యేకు కారుగిఫ్ట్‌గాఇవ్వాలని నిర్ణయించుకు న్నారు. అనుకున్నదే తడువగా వెంటనే విరాళాలు సేకరించి రూ.10 లక్షలు సమకూర్చారు.వాటిని డౌన్ పేమెంట్‌గా కట్టి ఫార్చ్యూనర్ కారును కొనుగోలు చేసి ఎమ్మెల్యేకు బహుమతిగా ఇచ్చారు. ఇంతటి అరుదైన సంఘటన ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో జరిగింది. సామాన్య గిరిజన రైతు కుటుంబానికి చెందిన చిర్రి బాలరాజు జనసేన పార్టీ నుంచి పోటీ చేసి పోలవరం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయనకు కారు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేకపోవడంతో జనసేన కార్యకర్తలు, ఓటర్ల కలిసి చిర్రి బాలరాజుకు కారుగా గిఫ్ట్‌గాఇచ్చారు. పవన్ కళ్యాణ్ అభిమాని అయిన చిర్రి బాలరాజు జనసేన పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లోనూ ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి వైసీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. తాజాగా 2024 ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో కూటమి తరుఫున పోలవరం సీటు జనసేనకు కేటాయించారు. ఈసారి కూడా చిర్రి బాలరాజు జనసేన అభ్యర్థిగా పోటీ చేసి వైసీపీ అభ్యర్థిపై విజయం సాధించారు. పేద కుటుంబం నుంచి వచ్చిన చిర్రి బాలరాజు ఆర్థిక పరిస్థితులను చూసి అభిమానులు విరాళాలుసేకరించిఫార్చ్యూనర్ కారునుకొనిచ్చారు. మిగతా ఎమ్మెల్యేలకు ధీటుగా తమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉండాలని, ఆయనకు కారు కొనే ఆర్థిక స్థోమత లేదనే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు జనసైనికులు పేరున మీడియా గ్రూపుల్లో వార్త చక్కర్లు కొడుతుంది. డౌన్ పేమెంట్ రూ.10 లక్షలు అభిమానులు చెల్లించగా.. మిగతా మొత్తాన్ని ఎమ్మెల్యే ఈఎంఐల రూపంలో చెల్లించనున్నారు. కాగా,ఎమ్మెల్యేపై ఇంతటి అభిమానాన్ని చూపిన ఓటర్లు, అభిమానుల మనసును చూసి అందరూ ఔరా.. అనక తప్పడం లేదు. దీనిపై విచారణ చేస్తే పేర్లు చెప్పేందుకు జనసైనికులు ఇష్టపడడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

డిగ్రీ కళాశాలలకు ఆన్లైన్ విధానంలో ప్రవేశాలు ప్రారంభం

ఏలూరు,మేజర్న్యూస్: రాష్ట్రంలోని ప్రభుత్వ ,ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో ఆన్లైన్ ప్రవేశాలకు ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది.డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరదలుచుకున్న విద్యార్థులు 02-07- 2024 నుండి 10- 07-2024 వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు తెలియజేశారు కళాశాల,కోర్స్ ఎంపికను 11-07- 2024 నుండి 15-07-2024 వరకు ఆన్లైన్లో చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు కోటదిబ్బ నందలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినఉచితసహాయకేంద్రమును సంప్రదించ వచ్చనిప్రిన్సిపల్‌తెలియజేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఏలూరు నందు బిఎ హిస్టరీ,బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్,బిఎస్సీ జువాలజీ, బిఎస్సీ మ్యాథమెటిక్స్,బిఎస్సికంప్యూటర్‌సైన్స్ కోర్సులు కలవని తెలియజేశారు.

జిల్లాలో 99.12 శాతం యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల పంపిణీ

- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు, మేజర్ న్యూస్: జిల్లాలో 99.12 శాతం యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ చేసి రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో ఉన్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.ఏలూరు జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 68 వేల 353 మందికి,బుధవారం నాటికి 2 లక్షల 65 వేల 991 మందికి యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ అందజేసినట్లు తెలిపారు.

ప్రజలకు సర్వదా రుణపడి ఉంటా : ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర,మేజర్న్యూస్ : అఖండ విజయాన్ని చేకూర్చిన ప్రజలకు సర్వదా రుణపడి ఉంటా నాని మాజీ మంత్రి,ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం పెనుమంట్ర మండలం మామిడూరు పొలమూరు పీవీ పాలెం జుత్తిగ మల్లిపూడి ఎస్సై పర్రు సత్తా రామేశ్వరం పెనుమంట్ర గరువు భట్లమగుటూరు ఆలమూరు ఓడూరు నేలమూరు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలులో అఖండ విజయాన్ని చేకూర్చిన ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆరాధిక పాలన అంతమతిచ్చేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ఆయుధంతో ప్రజా తీర్పించినదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్,బిజెపి మండల అధ్యక్షులు కే హెచ్ వి ప్రసాద్ రెడ్డి,ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోడపాటి దుర్గాప్రసాద్, చింతపల్లి రామకృష్ణ, పి.రాఘవేంద్ర రాజు వెలగల బుల్లి రామిరెడ్డి కడలి ఏడుకొండలు కొయ్య పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

వై యన్ కళాశాలలో వన మహోత్సవం

నరసాపురం,మేజర్న్యూస్ :స్థానిక శ్రీవైఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. 1 అండ్ 2 యూనిట్స్ ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్ సెల్ ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు ఒక వారం రోజుల పాటు వన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ,'పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మనమందరం ఒక మొక్క నాటాలని, తద్వారా స్వచ్ఛమైన గాలిని పీల్చడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉంటామని, భావి తరాల వారికి సందేశం ఇచ్చిన వారవు తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామకృష్ణ, హెచ్.ఆర్. డి.డైరెక్టర్ డా.చినమిల్లి శ్రీనివాస్, డా.అప్పన ఫణి, డా.ఎల్.మల్లేశ్వర రావు, పరిమి రామ కృష్ణ,డా.ఆనందకుమార్,డా.వరలక్ష్మి, డా.రంగా రావు, సోమశేఖర్, ఎన్.ఎస్.ఎస్.ఆఫీసర్లుయాకోబు,సోమేశ్వరితదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

– టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు

మొగల్తూరు,మేజర్ న్యూస్ : మండలంలోని ముత్యాలపల్లి(చింత రేవు) గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగనవాడి కేంద్రాల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టేషనరీని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదువుకి పేదరికం అడ్డు కాదని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించి జీవితంలో ఎంత ఉన్నత స్థాయినాలకి చేరుకోవాలని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ.ఎస్.చక్రవర్తి గుడాల తాతారావు, బొక్క కోటేశ్వరి పెద్ద సింగూ నాగేశ్వరరావు,కొల్లాటి నాగేశ్వరరావు,కొల్లాటి మౌలా స్వామి,కొల్లాటి బాలకృష్ణ,జక్కం శ్రీమన్నారాయణ,జక్కం కాశి ,బంధన విజయకుమార్,కట్టా మురళి,నాగిడి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

నరసాపురం,మేజర్ న్యూస్ : దివ్యాంగులకు పెన్షన్ రూ.3వేలు నుంచి రూ.6వేలకు పెంచిన సందర్భంగా దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,పొత్తూరి రామరాజులు పాల్గొన్నారు. అనంతరంచేతుల కేక్ కట్ చేయించారు.

ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

13 నెలల పాపకు సర్జరీ సక్సెస్

– మంత్రి రామానాయుడుకు పాప తల్లిదండ్రుల కృతజ్ఞతలు

పాలకొల్లు,మేజర్ న్యూస్: పట్టణ 18 వార్డుకు చెందిన 13 నెలల పాప వైద్యం విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును పాప తల్లిదండ్రులు కలిసి జన్మంతా రుణపడి ఉంటామంటూ కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో పాపకు సర్జరీ సక్సెస్ అయి క్షేమంగా ఇంటికి రావడంతో ఆమె తల్లిదండ్రులు మంత్రి రామానాయుడును కలిశారు. పాప సర్జరీకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థికపరమైన సాయం అందించడమే కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన వైద్యం అందేలా స్వయంగా ఆసుపత్రికి వచ్చి వైద్యులతో మాట్లాడి మాకు ధైర్యం చెప్పారు. మంత్రి రామానాయుడు వద్ద అభిమానాన్ని చాటుకున్నారు. ఇటీవల పాప అక్షరను వెంటపెట్టుకొని ఆమె తల్లిదండ్రులు మంత్రిని కలిశారు. మూడు నెలల వయసులో కిడ్నీ సమస్యతో ఒకటి తొలగించారని, ఇప్పుడు రెండో దాని వల్ల యూరినల్ పైపు సన్నబడి ఆరోగ్యపరమైన ఇబ్బంది కలిగిందని తెలిపారు. సర్జరీకి లక్షా యాభై వేలు అవుతుందని,పేద కుటుంబానికి చెందిన తాము భరించలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదుకోవాలని కోరారు. దీనిపై చలించిన మంత్రి రామానాయుడు తక్షణం స్పందించి

సీఎం కార్యాలయానికి ఫోన్ చేసి పాప పరిస్థితిని వివరించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం అందేలా చూడాలని ఆమె తల్లిదండ్రులు కోరగా మీకు ఆర్థిక భారం లేకుండా చూస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో సర్జరీ కోసం చేరిన అక్షరను ఆస్పత్రికి వెళ్లి చూశారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. పాప తల్లిదండ్రులకు సర్జరీకి మీరు రూపాయి ఖర్చు పెట్టనవసరం లేదని,సర్జరీకి అవసరమైన ఆర్థిక సహాయం సీఎం సహాయ నిధి నుంచి వచ్చేలా చూస్తాను అంటూ ఇచ్చిన హామీని నెరవేర్చారు.

అంకిత భావంతో ఉపాధ్యాయుడు పొదిలి రామకృష్ణ

కాళ్ళ,మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయుడు పొదిలి రామకృష్ణ అని మండల విద్యాశాఖ అధికారి ఏ రవీంద్ర అన్నారు. సుదీర్ఘ కాలం మండలంలో పనిచేసిన పదవి విరమణ చేసిన సందర్భంగా జరిగిన సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రచించిన ఏకపాత్రాభినయం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఉపాధ్యాయుడు పొదిలి రామకృష్ణ మాట్లాడుతూ తన సొంత మండలంలో రిటైర్ కావడం ఎంతో సంతోషం ఇచ్చిందని అన్నారు. తనను సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగ్గ రాజు,గోపి మూర్తి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి రవి డిమాండ్

ఏలూరు,మేజర్ న్యూస్: ఏజెన్సీలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, రోగులకు వైద్యాన్ని తక్షణమే అందించాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరఫున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్న, కొత్త అధికారులు వస్తున్న ఏజెన్సీ ప్రాంతం ప్రజలు వైద్యం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేలేరుపాడు మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన వెంకయ్య అనే అతను వైద్యం కోసం తీసుకువచ్చిన బాధితురాలికి జీలుగుమిల్లి పిహెచ్సిలో కనీస సౌకర్యాలు లేక అశ్వరావుపేటకు తరలించాల్సి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో అందుబాటులో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ఆటో మాట్లాడుకుని, బాధితురాలి చేతికి పెట్టిన సెలైన్ ఒక చేత్తో పట్టుకొని ఆటోలో తీసుకెళ్లవలసిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ ఒక్క ఘటన వలన ఏజెన్సీలో వైద్య సేవలు ఏ రకంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఉన్న పీహెచ్సీ సెంటర్లు, ఆసుపత్రులలో సౌకర్యాలు, సిబ్బందిని మెరుగుపరచాలని, అవసరమైన మందులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు

ముందస్తు చర్యల ద్వారా డయేరియా నివారణ

పెదవేగి,మేజర్ న్యూస్ : డయేరియా వలన ఎవరు చనిపోకూడదని, ముఖ్యంగా ముందు జాగ్రత్త చర్యల వలన దీనిని నివారించవచ్చునని పెదవేగి పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ మాధవి సూచించారు. మంగళవారం ఆశా డే సందర్భంగా మండలంలోని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సురక్షిత మంచినీరు తోపాటు పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా వచ్చే వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాలతో పాటు, చుట్టుపక్కల పరిసరాలు కూడా శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల వ్యాధులు వ్యాపించకుండ జాగ్రత్త పడవచ్చునని, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, సిహెచ్ఓ రోజు మేరీ ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్త్రీ విద్య కోసం కృషి చేస్తున్న సెయింట్ థెరెసా కళాశాల

ఏలూరు,మేజర్ న్యూస్: ఒక స్త్రీ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం అంతా విద్యావంతమైనట్లేనన్న ఆర్యోక్తి అనుసరించి తమ కళాశాల 1953వ సంవత్సరం నుంచి స్త్రీ విద్యకై ఇతోధికంగా కృషి చేస్తున్నదని,అలాంటి కళాశాలలో మీ అమ్మాయిని చేర్పించడం ఎంతో హర్షదాయకం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ అన్నారు. స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థినులకు నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో ప్రసంగించారు. ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ నిర్మల జోత్స్న స్వాగతవచనాలతో కార్యక్రమం ప్రారంభమైంది. సంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించారు. చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎస్తర్ కళ్యాణి కళాశాల చరిత్రను వివరించారు. కళాశాల కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సి ఏ జ్యోతిర్మయి వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నటువంటి తమ పూర్వ విద్యార్థినులను సభకు పవర్ పాయింట్ ద్వారా పరిచయం చేశారు.కెమిస్ట్రీ అధ్యాపకురాలు డాక్టర్ రమ,సోషల్ సైన్సెస్ విభాగాధిపతి పి రత్న మేరీ,ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ రజనీ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్

సిస్టర్ సుశీల,హోమ్ సైన్స్ విభాగాదిపతి డాక్టర్ పద్మజ, ప్లేస్మెంట్స్ ఆఫీసర్, ఆంగ్ల అధ్యాపకురాలు దుర్గా వైష్ణవి,న్యూట్రిషన్ విభాగాధిపతి డాక్టర్ జ్యోతి కుమారి,ఎన్.సి.సి ఆఫీసర్,వ్యాయామధ్యాపకురాలు మేజర్ డాక్టర్ పిఎంసెలీన్ రోజ, ఫిజిక్స్ అధ్యాపకురాలు డాక్టర్ కే శ్రీలత,జువాలజీ విభాగాధిపతి ఆర్ ఇందిరా,వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియా క్రిస్టియా తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమం తెలుగు హిందీ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ వి మహాలక్ష్మి,తెలుగు అధ్యాపకులు అరుణ ఝాన్సీరాణి,డాక్టర్ కే అరుణ నిర్వహించారు.

చిన్న వెంకన్న సేవలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి

ద్వారక తిరుమల,మేజర్ న్యూస్: రాష్ట్ర దేవాలయాల్లో ప్రముఖ దేవాలయమైన వెంకటేశ్వర స్వామి ఆలయానికి కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు పండితులు తూర్పు వైపు గోపురం వద్ద స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం బంగారు వాటిన ప్రవేశించి స్వామివారిని అలివేలు మంగా పద్మావతి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు.ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందించారు.ఆయిన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా అన్ని గ్రామాలలో నిర్వహించారని రాష్ట్రం మొత్తం ప్రతి పేదవాడు ఇంట్లో ఒక పండుగ వాతావరణాన్ని చూసామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆయన అన్నారు.ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూరాకుల బుజ్జి, ఇమ్మడి రత్నాజీ,గువ్వల మావుళ్ళ రావు,రేవూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు పాత బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో కొవ్వలి గ్రామానికి చెందిన మాత్రపు రమేష్ పై కొంతమంది ఆటో డ్రైవర్లు దాడి చేయడానికి సిఐటియు తీవ్రంగా ఖండించింది మాత్రపు రమేష్ కొవ్వలి గ్రామంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారని సీరియల్ విషయంలో ఉద్దేశపూర్వకంగా వివాదాన్ని సృష్టించి ఏలూరు టౌన్ యూనియన్ ప్రోద్బలంతో దాడి చేశారని సిఐటియు నాయకులు జె గోపి ఆరోపించారు. మాత్రపు రమేష్ పై దాదాపు 30 మంది దాడి చేశారని తలకి గాయం కావడంతో ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా తలకు తగిలిన గాయానికి రెండు కుట్లు వేయడం జరిగింది. గాయపడిన రమేష్ ను పరామర్శించడానికి వెళ్లిన ఏలూరు జిల్లా ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గోపిని నగరబోయిన లీలా కృష్ణ తన అనుచరులతో దుర్భాషలాడుతూ, దాడికి దిగడం జరిగింది. మాత్రపు రమేష్, జె గోపి పై దాడి చేసిన నగరబోయిన లీలా కృష్ణ అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి. ప్రసాద్ డిమాండ్ చేశారు. గాయపడిన మాత్రపు రమేష్ ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బి సోమయ్య, ఏలూరు నగర నాయకులు పి కిషోర్,వి సాయిబాబు, ఆటో యూనియన్ నాయకులు చక్రాల అమర్ కుమార్ పరామర్శించారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రోషన్, సచివాలయ సిబ్బంది

చింతలపూడి,మేజర్ న్యూస్: చింతలపూడి గ్రామం వెలమపేట కు చెందిన పూడి అమ్మాజీ తన చిన్న కుమారుడు ఇంటికి వెళ్లింది అక్కడ ఆరోగ్య పరిస్థితి బాగోక లేవలేని స్థితిలో ఉన్నది,ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్,సచివాలయం సిబ్బందిని ఉంగుటూరు పంపించి లేవలేని స్థితిలో ఉన్న అమ్మాజీకి ఫించన్ అందించారు. సుమారు 100 కిలోమీటరర్లు దూరం వచ్చి వృద్ధాప్య పింఛన్ అందజేయడంతో ఆ కుటుంబం ఆనందాన్ని వ్యక్తం చేసి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కు ధన్యవాదములు తెలిపారు. అంత దూరం ప్రయాణించి ఫించన్ అందించిన సచివాలయ విఆర్ఎ మోషేని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభినందించారు.

హిందువులకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి : బిజెపి డిమాండ్

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: హిందుత్వాన్ని కించపరిచేలా పార్లమెంట్ లో ప్రసంగించిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హిందువులకు క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇన్చార్జి ఈతకోట తాతాజీ,నరసాపురం పార్లమెంట్ బిజెపి మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబులు మాట్లాడారు. పవిత్రమైన పార్లమెంటులో శివుడు ఫోటో రెండు చేతులతో పట్టుకుని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హిందుత్వాన్ని కించపరుస్తూ చేసిన ప్రసంగాన్ని వారు తీవ్రంగా ఖండించారు. హిందుత్వం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి గాని,రాహుల్ గాంధీకి గానీ ఎంత మాత్రం లేదని పేర్కొన్నారు. తక్షణమే రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని

డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మారిశెట్టి నరసింహారావు, రామగాని సత్యనారాయణ, చెరుకూరి గంగాధర్ రావు, ఇమ్మంది బెనర్జీ, దొంతకుర్తి శ్రీనివాస్, గరగ ప్రసాద్, పిన్నింటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న లక్కవరం సచివాలయ సిబ్బంది



జంగారెడ్డి గూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డి గూడెం మండలం, లక్కవరం గ్రామానికి .చెందిన వేముల సోమాలు కాలు విరిగి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుచుండగా లక్కవరం సచివాలయం 1 వెల్ఫేర్ అసిస్టెంట్ డీ శ్రీనివాస్ రావు తన స్వంత ఖర్చులతో ఏలూరు వెళ్లి పింఛన్ అందజేశారు. వైద్యం పొందుతున్న మహిళలకు వృద్ధాప్య పింఛన్ అందజేయడంతో ఆ కుటుంబం ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ మండల అధికారులు,లక్కవరం టిడిపి నాయకులు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసును అభినందించారు.

కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నేత బాబ్జి

పెంటపాడు,మేజర్ న్యూస్: పెంటపాడు మండలం పెంటపాడు గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో వేంచేసివున్న కామాక్షి అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి). అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బాబ్జిని ఆలయ కమిటీ వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెంటపాడు మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు, మందాల శ్రీను, బుర్ల రాము, పసలపూడి రాంబాబు,దాసరి సతీష్ పాల్గొన్నారు.

మట్టి రోడ్డుకు విముక్తి - ముగ్గులు పెట్టిన మహిళలు

పెంటపాడు,మేజర్ న్యూస్: పెంటపాడు మండలం రావిపాడులో ఏళ్ల తరబడి మట్టితో పేరుకుపోయిన రోడ్లను జెసిబిలతో శుభ్రం చేయించి బ్లాక్ చిప్స్‌తో రోడ్డు వేయించారు. జనసైనికులకు గ్రామంలోని మహిళలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. జనసైని కులంతా కలిసి గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడుతున్న రోడ్లను గమనించి వాటిపై పేరుకుపోయిన మట్టిని తీయించి రోడ్డు పై వర్షపు నీరు నిల్వ లేకుండా చేశారు. అనంతరం నల్ల కంకరి ఆ రోడ్లపై పరిచారు. ఇప్పటికే గ్రామంలో 10 రోడ్లను ఈ విధంగా మార్చగా మరిన్ని రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమం కొనసాగి స్తున్నారు. జన సైనికులకు వీర మహిళలకు ఆ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

వివాహిత ఆత్మహత్య కేసులో నిందితుడికి నాలుగేళ్ళ జైలు

– రూ.3వేలు జరిమానా విధించిన మహిళా కోర్టు జిల్లా జడ్జీ రాజేశ్వరి

ఏలూరు,మేజర్ న్యూస్: బహిరంగంగా అసభ్యంగా తిట్టి, కొట్టి దూషించగా అవమానం భరించలేక వివాహిత ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న కేసులో నేరం ఋజువు కావడంతో ఐదవ అదనపు జిల్లా జడ్జి,మహిళాకోర్టు జిల్లా న్యాయమూర్తి జి.రాజేశ్వరి నిందితుడు సిర్రా లక్ష్మణరావుకు నాలుగేళ్ళు జైలు శిక్షతోపాటు రు.3వేలు జరిమానా విధించారు. ఈ విషయాన్ని ఆకోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు తెలిపారు. కేసు వివరాలులోకి వెళ్తే తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వేలివెన్ను గ్రామం కొత్తపేట అంబేద్కర్ నగర్ చెందిన సిర్రా లక్ష్మణరావు 2020 మార్చి 15 న చర్చిలో ఉన్న వివాహితను బయటకు పిలిపించి అసభ్యంగా తిట్టి,కొట్టి ఉరివేసుకుని చనిపోతే మంచిదని దూషించాడు. దానిపై ఆ అవమానం తట్టుకోలేక ఆ వివాహిత తన పిల్లలు ఇద్దరినీ బయటకు పంపి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా స్థానికులు హాస్పటల్ కి తీసుకెళ్ళగా మృతి చెందింది. దానిపై ఆమె భర్త ఫిర్యాదు మేరకు అప్పటి ఉండ్రాజవరం ఎస్.ఐ ఎల్.అవినాష్ కేసు నమోదు చేసి విచారించి నిందితుడు సిర్రా లక్ష్మణరావు ని అరెస్టు చేసి పూర్తి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలుచేశారు. ఆ కేసులో ఉండ్రాజవరం పోలీసులు సాక్షులను ప్రవేశ పెట్టగా,బాధితులు తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాం జనేయులు వాదనలు వినిపించారు. ఈకేసులో నేరం ఋజువు కావడంతో నిందితుడు సిర్రా లక్ష్మణరావుకు నాలుగేళు ళ్ జైలు శిక్ష తోపాటు రూ.3వేలు జరిమానా విధించారని తెలిపారు.

4 విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

– ఏఐఎస్ఏ నేత అనీల్ కుమార్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు నాని

ఏలూరు,మేజర్న్యూస్: ఈ నెల 4వ తేదీన విద్యాసంస్థల బంద్‌ను జయప్రదంచేయాలనికోరుతూ ఏలూరు పి.డి.యస్.యు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం అనీల్ కుమార్ పి.డి.యస్.యు జిల్లా అధ్యక్షులు కాకి నానీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్టిఏ నిర్వహించిన నీట్ పేపర్ లీకేజ్‌ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగాఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై4వ తేదీన విద్యాసంస్థలబంద్‌కు తెలిపినవడం జరిగింది. దేశవ్యాప్తంగా నీట్ పరిక్ష రాసిన విద్యార్థులు భవిష్యత్తు ఏమిటో తెలియక ర్యాంకులు కోల్పోయి అయోమయ పరిస్థితిలోకి వెళ్లిపోయారు. పైవేటు కార్పొరేట్ ప్రభుత్వ అన్ని రకాల విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గరికే అఖిల్‌పి.డి.యస్.యు నాయకులు క్రాంతి.చందన్ ఏఐఎస్ఏ నాయకులు వెంకటేశ్వరావు, శ్రీను, హుస్సేన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులు వారం రోజులలో పూర్తి : ఎస్ఈ

అగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధి ఈదులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గల కల్వర్ట్ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని,ఇటీవల గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారధికి ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ తెలియరిచారు. మంత్రి పార్థసారధి ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి అధికారులు మంగళవారం కాల్వర్టు సమస్యను పర్శిలించారు.

ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ ఈ జాన్ మోషే మాట్లాడుతూ కాల్వర్టు నిర్మాణం పనులను వారం రోజులలో పూర్తి చేస్తాంమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ, గ్రామ సర్పంచ్ చిట్నేని శేషగిరిరావు, ఆర్అండ్బి ఈ ఈ కిషోర్ బాపూజీ, డి ఈ బాబురావు,ఎ ఈ అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.